# దేవతలు

కె.కె. రఘునందన

నర్సిమ్మకు దిగులే దిగులు....

అతని దృష్టిలో జీవితమొక వైకుంఠపాళి. సంసారమొక సాగరం. - అన్న అవగాహన వెన్ను తట్టినాక క్షణ క్షణం భయంకర నరకమే.

ఎదగటానికి సిద్ధంగా కూచున్న సీతిగుంట....ఖళ్ళు ఖళ్ళుమని దగ్గే ముసలి తల్లి మునెమ్మ...నిర్విరామంగా బరువు బాధ్యతలు గుర్తు చేస్తూ చెళ్ళున కొరడాతో చరుస్తున్నారు.

ఈ రోజు ఎలా నెట్టుకు రావాలో తెలీని అయోమయంలో వున్నాడు నర్సిమ్మ.

దేవుడు తనకు చాలా అన్యాయం చేసాడానిపిస్తుంది. అందరిలా ఏ కూలికి నాలికీ వెళ్లే అలవాటుకు యిచ్చగించని బొమ్మలు వేయటమనే కళని తండ్రి వారసత్వంగా సరఫరా దాన్ని పట్టుకునే వేళ్లాడాడు నర్సిమ్మ.


తండ్రి మరణంతో దిక్కులేని తనకు నడిరోడ్డే గతయ్యింది.

రంగురంగుల సుద్ద ముక్కలు - హస్త నైపుణ్యంతో మన్నటి తార్రోడ్డు మీద అనేక చిత్రాలై భాసిల్లాయి. వలయాకారమై జనం మూగేవారు. 'ఓహో! అంటే ఓహో!!అనటం....దయ గలిగిన వాళ్లు దక్షిణ వేసేవారు. దేవుడి బొమ్మలు కాబట్టి దణ్ణమెట్టి మరీ...

ఒకసారి రంజీ హాలు దగ్గర....మరోసారి మూడు లాంతర్లు ఇంకోసారి మయూరీ జంక్షన్.....

కష్టం టీరే ఆదాయం కుటుంబానికి సరిపోయేది. సరిగ్గా అప్పుడే నర్సిమ్మ ఆదాయానికి గొడ్డలి పెట్టయ్యింది. ఒక రోజు నర్సిమ్మ న్యూపూర్ణా హాలు దగ్గర వీరాంజనేయుడి బొమ్మ వేసాడు. ఠంగ్ ఠంగ్ మంటూ ఒకటే నాణాలు. చిందర వందరగా పడ్డ నాణాలు ఏరుకుంటుంటే నేలమీద లాఠీ తాటిస్తూ ఎర్రటోపీ నిలబడింది.

"కలక్షన్ బాగానే వున్నట్టుందే...మా కంటే నీ బిజినెస్సే బాగున్నట్టుంది. మదుపులేని వ్యాపారం.....మరి నాకు



రావల్సిన వాటా....."అని వ్యంగ్యంగా నవ్వుతూ చూసాడు.

విషం వెలిగ్రక్కిన నవ్వు..

ఇంతవరకు నర్సిమ్మ నమ్మింది తన కళను.....వ్యాపారంలాంటి భావనకు రాలేదు. కడుపు నింపడానికి కాసిన్ని మెతుకులు పెట్టే దైవం...

అవే భావాలు వ్యక్తం చేసాడు.

ఎర్రటోపీ ఎర్రగా చూసింది. నర్సిమ్మ ప్రమేయం లేకుండా సగం నొర్లుకుంది. బ్రతిమాలినా ఫలం దక్కలేదు.

సరిగ్గా ఆ రోజు మొదలుగా రాత్రి ఎనిమిదియ్యేటప్పటికీ ఠంచనుగా వాలే వాడు జమాను. కర్కోటకుడిలా నెత్తిన కూచునేవాడు.

ఒక్కోసారి సేతి గుంటచేత ఎవరూ లేనప్పుడు డబ్బులు ఇంటికి నడిపేవాడు. కాని ఒకరోజు మాత్రం జమాను చేతికి సేతి దొరికిపోయింది. దాన్ని ఈడ్చుకెళ్లాడు. ఆరోజు ఆదాయం పోయినా గుండెలల్లాడలేదు గాని సేతిని ఒళ్ళంతా తడిమాడని తెలిసినప్పుడు జమానుమీద ఎడతెగని అక్కసు చెలరేగింది.

కాని పోలీసులతో తగవు తమ బోటి వాళ్లకే ముప్పని తెలిసి లోలోపలే దిగమింగేసాడు.

అలా అలా గడ్డలెత్తుకుపోతున్న ఆదాయం, ఎదిగిన పాపానికి కుర్రాళ్ల కైపు కళ్లకి బలైపోయిన సేతి, ఆసుపత్రి రంగునీళ్లకి తగ్గని మునెమ్మ దగ్గు...వీటన్నింటి మధ్య నర్సిమ్మ తెరగలి దిమ్మలో బియ్యం గింజల్లా నలిగిపోయాడు.

రోజులు మారుతున్నాయి.

రోడ్డు మీద రద్దీ మునుపటి కంటే హెచ్చింది.


రకరకాల షాపులు వెలిసాయి.

జనం ఎవరి గొడవలో వారుంటున్నారు.

దేవుడి బొమ్మలు చూడ్డం, దణ్ణం పెట్టడం, దక్షిణ వేయటం వంటి అనవాయితీలకి తిలోదకాలిచ్చేసారు. కాస్తో కూస్తో డబ్బు లొచ్చినా సుద్ద ముక్కల మదుపుకే సరిపోతోంది. జమాను బాధ ఎలానూ వుంటోంది. ఏమైనా ఎదురు మాట్లాడితే ట్రాఫిక్‌కి అడ్డుగా వుందని ఆటంకం ఏర్పరచి తగిలేస్తున్నాడు.

నర్సిమ్మ ఆరోజు కూడా యధాప్రకారం బాలాజీ హాలుదగ్గర సరిగ్గా రింగు రోడ్డుదగ్గర వెంకటేశ్వరుడి బొమ్మ పెద్దగా వేసాడు.

నాలుగు డబ్బులు పోగవటం ఖాయమనుకున్నాడు. ప్రొద్దు వాటారే దాకా వున్నాసరే ఆ రోజుకి పొయ్యిలో పిల్లిని లేపలేని పరిస్థితి ఎదురు కాబోతోందని గ్రహించాడు.




నిరాశగా కదిలాడు నర్సిమ్మ.

రంజని హాలు దగ్గర చాలా మంది జనం మూగివున్నారు.

ఏమిటైందంటే ఏమిటైందని ఒకరొకరే ఎగబడుతున్నారు. ఎవరి మధ్యనైనా ఘర్షణగాని, లేదా ఎవరికైనా యాక్సి

## అతన్ని దేవుడు కనికరించలేదు
## ఒక శృంగార తార కనికరించింది ...ఎలా...

తెలుగు కళా సమితి (న్యూజెర్సీ) రాజాలక్ష్మి ఫౌండేషన్ (మద్రాసు) ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక సంయుక్తంగా నిర్వహించిన కథల పోటీ (1997)లో కన్సొలేషన్ బహుమతి పొందిన కథ



డెంట్‌గాసి జరిగిందేమోనని నర్సిమ్మ కూడా దూరాడు గుంపులోకి.

నర్సిమ్మ కూడా ఆదృశ్యాన్ని తిలకించాడు.

"సూపర్ కదూ!"

"బ్యాన్ చేయలేదేంటి చెప్మా!!"

"మరీ బరితెగించారు థూ....నీయవ్వ..."

"ఆ ఫోజ-లో....వారెవ్వా యమ ఇదిగా వుంది గురో!"

తలోకరూ తలో విధంగా అనుకుంటు వెళ్తున్నారు.

అక్కడి వాతావరణం చూసాక నర్సిమ్మలో పరవళ్లు తొక్కిన ఆనందం... పారవశ్యం...

మరునాడు తన మనసులో ఊపిరి పోసుకున్న కోరికను తీర్చుకున్నాడు.

బాలాజీ సెంటర్‌లో....నర్సిమ్మ చేతిలో సుద్ద ముక్కలు అనేక విన్యాసాలకు ఆలవాలమై ఎన్నో రూపాలను రూవుదిద్దసాగాయి.

నర్సిమ్మ బొమ్మలు చూడ్డానికిప్పుడు జనం వెంపర్లాడ్తున్నారు...వెర్రెక్కిపోతున్నారు.

అతనిలో కళాకారుడు ఇప్పుడు అందరి కళ్లల్లో ప్రతిబింబిస్తున్నాడు. జనం నీరాజనాలర్పిస్తున్నారు.

ఇంతకాలం నర్సిమ్మ దేవుళ్ల బొమ్మలు వేసినా అతన్ని ఏ ఒక్క దేవుడు కనికరించలేదు.....కాని అతన్ని

ఈ రోజు కాపాడ్డానికి ఎందరో దేవతలు నేలదిగి వచ్చారు. వారి పుణ్యమాని బ్రతుకు సాఫీన పడింది.



## నా గురించి

విజయనగరం జిల్లా నెల్లిమర్ల మండలం కోరాడపేట గ్రామంలో ఎలిమెంటరీ పాఠశాల ఉపాధ్యాయుడిగా జీవితం. ఆంధ్రజ్యోతి సంస్థకు చెందిన బాలజ్యోతి నిర్వహించిన బాలల కథల పోటీలో ఇదివరలో తృతీయ బహుమతి లభించింది. *1997* కథల పోటీలో నా కథ 'దేవతలు'కు ప్రైజు వచ్చింది. టెలిగ్రామ్ ద్వారా ఆ విషయం తెల్సుకుని హైదరాబాద్ రవీంద్రభారతిలో బహుమతిని స్వీకరించడం నా జీవితంలో మరపురాని అనుభూతి. ఇప్పటివరకూ *170* కథలు ప్రచురణ పొందాయి. నా కథకు బహుమతినిచ్చిన ఆంధ్రజ్యోతి యాజమాన్యానికి, సంపాదక వర్గానికి నా కృతజ్ఞతలు.

—కె.కె.రఘునందన

రామతీర్థం.

# 'ఆంధ్రజ్యోతి'తో అనుబంధం

ముప్పై సంవత్సరాల నాటి మాట!

ఆరోజుల్లో మేము బందర్లో ఉండేవాళ్లం. మా బందరు మిఠాయిలతో బాటు మంచి రచయితలకు కూడ ప్రసిద్ధి.

శ్రీయుతులు ఆదివిష్ణు, సింగరాజు రామచంద్రమూర్తి, విహారి, శాలివాహన, ఎర్రంశెట్టిశాయి, చందు సోంబాబు, మల్లాది సూరిబాబు వీరంతా మా ఊరివారని చెప్పకోటానికి కొంచెం గర్వంగా కూడ వుంటుంది. ఆ రోజుల్లో కథల పోటీలలో మా ఊరి రచయతకు ఏదో ఒక బహుమతి రావటం రివాజు. ఈ రచయితలందరి మధ్యా ఆ రోజుల్లో కథలు వ్రాసేదాన్ని నేనొక్కదాన్నే స్త్రీని. అయితే మాదంతా రచయితల కులం కాబట్టి అప్పడప్పడు గెట్ టు గెదర్ ఏర్పాటు చేసి రచనల గురించి సమీక్ష...విమర్శ...అవగాహన చేసికొంటూ వుండేవాళ్లం. సాహితీ ప్రపంచంలో మేమిలా ఉత్సాహంగా, ప్రోత్సాహంగా వుంటున్న ఆ రోజుల్లోనే జరిగిందీ సంఘటన.

1968లో ననుకుంటాను. ఒకరోజు ఆదివిష్ణుగారితో పాటు మా ఇంటికి నండూరి రామ్మోహనరావ్‌గారు, పురాణం సుబ్రమణ్య శర్మగారు వచ్చారు. శర్మగారు ఆంధ్రజ్యోతి వారపత్రిక పెడుతున్నామని దానికి కథలు యివ్వమని అడిగారు. ఆ తర్వాత స్త్రీలకు ప్రత్యేకంగా ఒక శీర్షిక పెడుతున్నామని అది యెలావుంటే బాగుంటుందో చెప్పమని శర్మగారు అడిగినప్పడు నాకు చాల ఆనందం కలిగింది.

"మీ కంటే నాకు ఎక్కువ ఏం తెలుస్తుందండీ" అన్నాను నిదానంగా.

"అలా కాదు. మీరు స్త్రీలు కాబట్టిమీ దృష్టిలో ఎలా వుంటే స్త్రీలకు అది నచ్చుతుందో చెప్పండి" అని మళ్లీ అడిగినప్పడు ఏదో నాకు తెలిసినంతలో చెప్పాను. అయినా ఆ తర్వాత 'పురాణం సీత' పేరుతో ఆయన ఆ శీర్షికను ఎంత రక్తి కట్టించారో అందరికీ తెలుసు.

ఆ తర్వాత వనితాజ్యోతికి చాల వ్యాసాలు, కథలు బాగానే వ్రాసేదాన్ని. ఒకసారి ఒక కథకు పేరు పెట్టటం మరిచిపోయి పోస్టు చేశాను. అది అందుకుని 'మీ కథకు పేరు పెట్టలేదని' శర్మగారు ఉత్తరం వ్రాశారు. పేరు మీరే పెట్టండి అని జవాబు వ్రాశాను. ఆ కథకు ఆయన 'గీతా రహస్యం' అని పేరు పెట్టి ప్రచురించారు.

ఆ రోజుల్లో జరిగే సాహిత్య సభల్లో శర్మగారు కలుస్తూ ఉండేవారు. కలిసి నప్పడంతా అభిమానంగా, ఆత్మీయంగా పలకరించేవారు. ఆ తర్వాత వనితాజ్యోతి ఎడిటర్‌గా జొన్నలగడ్డ సత్యనారాయణగారు పరిచయమయినప్పడు "వనితాజ్యోతికి ఒక నవల యివ్వకూడదూ" అని అడిగారు. "అలాగే" అన్నాను. కాని చాల కాలం తర్వాత 'వనితాజ్యోతి'కి "ఆశల ఆరాటంలో జీవన పోరాటం" అనే నవల పంపితే దానిని ప్రచురణకు స్వీకరించి ప్రచురించారు.

ఆ తర్వాత 74లో ననుకొంటాను. ఆంధ్రజ్యోతి వీక్లీ 'నవలాప్రియదర్శిని' అనే పోటీకి "కలల కడలిలో అలల జీవితం" అనే నవల పంపాను. ప్రచురించారు. ఆ శీర్షికలో నా నవలతో పాటు మల్లాది సూరిబాబుగారి నవలలు రెండు, చందు సోంబాబుది కూడ వచ్చినయి.

అంతకు ముందే నేను వ్రాస్తున్నా...నా రచనలు అన్ని పత్రికల్లో వచ్చినా..కొద్దో గొప్పో రచయిత్రిగా పేరు వున్నా 'ఆంధ్రజ్యోతి' నా రచనా శక్తికి మరింత ప్రోత్సాహాన్ని, ఉత్సాహాన్ని యిచ్చిందనే చెప్పాలి.

మా మధ్య ఈ అనుబంధం 'ఆంధ్రజ్యోతి' వారపత్రిక పుట్టినప్పటి నుండి వుంది.

ఇదే నాకూ జ్యోతికి వున్న అనుబంధ కథ.

—అక్కల సరస్వతీ బాబురావ్

గాడి తప్పిన బండి కాలేదు.

ఇప్పడతనికి సేతి బెంగపోయింది.

నుసెమ్మ దగ్గుకి కళ్లెం వేసాడు.

ఏ ఎర్రటోపీ వచ్చినా ఎంతో కొంత పేయగల ధీమా వచ్చింది.

ఒకరోజు – యథాప్రకారం నర్సిమ్మ జనానికి ఆరాధనీయమైన చిత్రాలను రోడ్డుమీద తీర్చిదిద్దుతున్నాడు.

ఆ రోజు నేలమీద వాలిన (శృంగార) దేవత మమతా కులకర్ణి అందంగా ఎక్స్‌పోజింగ్‌గా.....

జనం మూగారు.

చిల్లర రాలటం మొదలైంది.

## వంటసాల

### అరటిపండు హల్వా

కావలసినవి

అరటి పండ్లు – 6

కొబ్బరికోరు – ఒక కప్పు

చక్కెర – అర కప్పు

నెయ్యి – 100గ్రాములు

చారపప్పు

జీడిపప్పు

చేసే పద్ధతి: బాగా పండిన అరటి పండ్లకు తొక్కతీసి గుజ్జును ఒక బాణలిలో వేసుకోవాలి. నెయ్యి వేసి సన్నపు సెగపై ఈ గుజ్జును మూడు నిముషాల పాటు పొయ్యిమీద వుంచాలి. ఆ తర్వాత కొబ్బరికోరు, చక్కెరను ఈ గుజ్జుకు కలపాలి. ఈ మిశ్రమం గట్టిపడే వరకు పొయ్యిపై వుంచాలి. దింపే ముందు చారపప్పు జీడిపప్పు వేయాలి. ఈ హల్వా బందరు మిఠాయిలాగా భలే రుచిగా వుంటుంది.

--హర్ష